విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181,
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | గురువారం 27 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై హైకోర్టు ఆగ్రహం...




**మన వార్త** కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం చేసింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని కోర్టు ముందు విన్నవించారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి న్యాయస్థానాన్ని కోరారు. కౌశిక్ రెడ్డి పిటిషన్పై బుధవారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు జాప్యం జరుగుతుందో చెప్పాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

## బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలి



- మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరొకటైంది...
- ఇంజనీర్ సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసింది
- టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం ...

హైదరాబాద్ **మన వార్త** : మాజీ సీఎం కేసీఆర్పై టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం షాకింగ్ కామెంట్స్ చేశారు. తనపైన ఉన్న కేసులు ఎత్తివేయాలని కేసీఆర్ కోరడం బాధ్యతారాహిత్యమేనని అన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరొక రకంగా చేయడంతో కుంగిపోయిందని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ మెటిరీయల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని గుర్తుచేశారు. బుధవారం తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడారు. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్ను కోరామన్నారు. ఇంజనీర్ సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్టు అవినీతి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని హెచ్చరించారు. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో బీఆర్ఎస్ కోరిందని చెప్పారు. విచారణ కమిటీని రద్దు చేయించి.. వాస్తవాలు బయటకు రాకుండా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బొగ్గు గనులను వేలం వేయడమంటే ప్రైవేటీకరణకు దారి తీయడమేనని చెప్పారు. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని కోదండరాం పేర్కొన్నారు.

## రూ.4కోట్ల గంజాయి దహనం



యాదాద్రి భువనగిరి **మన వార్త** : రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేసుల్లో పట్టుబడిన 1,575కిలోల గంజాయిని పోలీసులు దహనం చేశారు. డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ చందనాదీప్తి, అర్బన్ రైల్వే డీఎస్పీ ఎస్.ఎన్. జావీద్ సమక్షంలో యాదాద్రిభువనగిరి జిల్లా తుక్కాపురం పరిధిలోని రోమా ఇండస్ట్రీ మెడికల్ వేస్టేజీ కంపెనీలో ఈ కార్యక్రమం పూర్తి చేశారు. ఈ సందర్భంగా మీడియాతో చందనాదీప్తి మాట్లా డారు. 2021 నుంచి 2023 వరకు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ఖాజీపేట, నల్లగొండ, వికారాబాద్ రైల్వేస్టేషన్ల పరిధిలో 52 కేసుల్లో స్వాధీనం చేసుకున్న రూ. 4కోట్ల గంజాయిని దహనం చేసినట్లు చెప్పారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని గంజాయిని దహనం చేయడం సంతోషకరమన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు, గంజాయి క్రయక్రయాలు చేపడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు అలువాటి పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

# డిప్యూటీ సీఎం ఆదేశాలు...
# ఉరికిన పోలీసులు...




**మన వార్త** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు భీమవరంకు చెందిన శివ కుమారి అనే మహిళ తన కుమార్తె కనిపించడం లేదని పిర్యాదు చేసారు. దీంతో యువతి మిస్సింగ్ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకున్న పవన్ కల్యాణ్ మాచవరం పోలిసు స్టేషన్ సీఐకి స్వయంగా ఫోన్ చేసారు. బాధిత మహిళను తన సొంత వాహనంలో స్టేషన్ కి పంపించి వివరాల్ని సీఐకు ఇవ్వాలని సూచించారు పవన్. మాచవరం పోలిసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తనకు పోలీసులు న్యాయం చేయలేదనీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు తల్లి శివ కుమారి. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మాచవరం పోలిసు స్టేషన్ కి వెళ్లి సీఐకు పిర్యాదు చేసారు శివ కుమారి. అప్రమత్తమైన పోలీసులు యువతి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.

## గాంధీ భవన్ను ముట్టడించిన గురుకుల అభ్యర్థులు



- **గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ చేయాలని నిరసన**
- **అభ్యర్థులను అరెస్టు చేసిన పోలీసులు**

హైదరాబాద్ **మన వార్త** : గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ డిసెండింగ్ ఆర్డర్లో చేపట్టాలని గురుకుల అభ్యర్థులు బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసంతో పాటు పెద్దమ్మ గుడి వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అక్కడ్నుంచి నాంపల్లిలోని గాంధీ భవన్కు చేరుకున్నారు. ఉద్యోగాల భర్తీ చేపట్టి, తమకు న్యాయం చేయాలని గాంధీ భవన్ గేటు వద్ద నిరసనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గాంధీ భవన్ను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్న గురుకుల అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. గురుకుల అభ్యర్థుల నిరసనకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు.

## ఆ ప్రాజెక్టు తెలంగాణకు
### వరంగా మారుతుంది



హైదరాబాద్ : రాష్ట్రంలోని జాతీయ రహదారుల సహా అనేక అంశాలపై కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి గడ్కరీతో చర్చించినట్టు తెలిపారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్– విజయవాడ రహదారిని ఆరు లేన్లుగా మార్చే అంశంపై గడ్కరీతో చర్చించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కలిసి పలు అంశాలను గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రాష్ట్రానికి అన్ని రకాలుగా సహకారం అందించాలని గడ్కరీని కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు ఒక వరంగా మారుతుందని చెప్పారు. కేంద్రం స్పందించిన తీరుపై తాను సంతోషిస్తున్నట్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విజయవాడ–నాగ్ పూర్ హైవేతో పాటు ఇతర రింగ్ రోడ్డుల విస్తరణ అంశాన్ని కూడా ప్రస్తావించినట్లు తెలిపారు. వీటితో పాటు సర్వీస్ రోడ్లు, గ్రామాలకు సంబంధించిన క్రాసింగ్ రోడ్లపై కూడా సానుకూలంగా స్పందించినట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ – కల్వకుర్తి కొత్త రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర రోడ్లు, రవాణా శాఖమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. వీటన్నింటితో పాటు రాష్ట్రానికి రావల్సిన నిధులు, కేంద్ర విద్యాసంస్థలకు సంబంధించిన వాటిని కూడా అడిగినట్లు తెలిపారు. కేంద్రం ముందు ఉంచిన ప్రతిపాదనలకు సంబంధించి అన్ని సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## యువతపై సోషల్ మీడియా ప్రభావం



డెస్క్ మన వార్త : ఇటీవల ఒక కథనం ప్రకారం 2024లో, భారతదేశంలో సోషల్ మీడియా వాడకం గణనీయంగా పెరిగిందని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగిస్తున్న వారిలో భారతదేశం వాటా 32.2% అంటే 46 కోట్ల మంది మనదేశంలో సోషల్ మీడియా వినియోగదారులున్నారు. సామాజిక అవగాహన కోసమైనప్పటికీ.. సోషల్ మీడియా సామాజిక, రాజకీయ, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి ఒక శక్తివంతమైన సాధనం. భారతీయ యువతలో ఇవి గణనీయమైన ఫాలోయింగ్ కలిగి ఉన్నాయి. ఇతరులు వారి జీవన శైలిలతో తమ జీవితాలతో పోలిక వల్ల తాము తక్కువ అనే స్థాయికి జీవితాలు దిగజారుతున్నాయి. సైబర్ మోసాలు, బెదిరింపు భారతీయ యువత ఆన్‌లైన్ వేధింపులకు, బెదిరింపుల వల్ల తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నారు. దీని వాడకం వ్యసనంగా మారి మన రోజువారీ కార్యకలాపాలకు, బాధ్యతలపై ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తప్పుడు సమాచారాన్ని వేగంగా వ్యాప్తి చేయగలవు, ఇది అపోహలకు, కొన్నిసార్లు ప్రమాదకరమైన చర్యలకు దారితీస్తుంది. ఈ మధ్య మనుషుల మధ్య కమ్యునికెషన్ తగ్గి వర్చువల్ కమ్యూనికేషన్‌పై అతిగా ఆధారపడటం అనేది ఎక్కువ అయింది. ఇది మనలను సామాజికంగా ఒంటరిగా మన చుట్టూ ఉన్న బంధాలను విచ్ఛిన్నం చేస్తుంది సోషల్ మీడియా నోటిఫికేషన్‌లు విద్యార్థులను వారి చదువుల నుండి దూరం చేస్తుంది. అర్ధరాత్రి సోషల్ మీడియా వినియోగం నిద్రకు అంతరాయం కలిగించి, విద్యార్థులపై ప్రతికూల ప్రభావితం చేస్తుంది. దీనిని అధికంగా ఉపయోగించడం వల్ల మనం అధ్యయనం చేయాల్సిన స్కిల్స్, మనలో ఉత్పాదకత పెంచగల నైపుణ్యం అభివృద్ధి వంటివాటిపై వెచ్చించాల్సిన విలువైన సమయాన్ని వృధా చేసుకోవడమే అవుతుంది. యువతను ఆకర్షించే విధంగా ఆన్లైన్ గేమ్స్, ఆన్‌లైన్ స్కామ్‌లు వలలో పడి, వారిపై తీవ్ర మానసిక ఒత్తిడికి కారణం అవుతుంది, అదేగాక ఆత్మహత్యల దిశ గానో, సైకోటిక్ బిహేవియర్ పెరిగి సమాజానికి యువతే ప్రమాదకారి అయ్యే విధంగా చేస్తుందనడంలో సందేహం లేదు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్



**చందుర్తి మండల్, జూన్ 26 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు బుధవారం రోజున ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చందుర్తి మండలం లోని పలు గ్రామాలలో ఉన్న పాఠశాలలను ఏబీవీపీ నాయకులు బందు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీసులు వసూలు చేయడం జరుగుతుందన్నారు ,దీన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్ చేయడం జరుగుతుందన్నారు ఇట్టి కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మధు ,సతీష్ , రాజేశం ,శ్రీకాంత్ , గగన్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం..



**వేములవాడ, జూన్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని కళాశాల మైదానంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన అనంతరం స్థానిక అంబేద్కర్ చౌక్, నేతన్న చౌక్, గాంధీ చౌక్ మీదుగా విద్యార్థులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ డ్రగ్స్ విషయంలో స్టూడెంట్స్ కి అవగాహన ఇస్తే వారు ఇంకా ముందుకు తీసుకుపోతారని, జిల్లాలోని ప్రతి మండల్ పోలీస్ స్టేషన్లో ర్యాలీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు బానిస అయినటువంటి వారిని అదుపులోకి తీసుకొని ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక డ్రగ్స్ మేళ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఇటువంటి వాటికి బానిసైనటువంటి వారు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ బారి నుండి అటువంటివారిని పోలీసులు అండగా ఉండి కాపాడతారని ఎస్పీ తెలిపారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**చందుర్తి మండల్, జూన్ 26 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చందుర్తి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని అన్నారు, డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ కఠినంగా ఉందని అన్నారు, యువత మంచి మార్గంలో నడిచి ముందుకు సాగాలని అందుకు పోలీస్ శాఖ సహకారం ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు సమస్యలు గురించి కలెక్టర్ కి వివరించి మేమరడం అందించిన: ఏడవల్లి



**భద్రాది కొత్తగూడెం జిల్లా జూన్ 25 (మన వార్తా ప్రతినిధి ఫాల్గుణ)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జిల్లా కలెక్టర్ జితేష్ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ,ఈ కార్యక్రమములో కలెక్టర్ కి పలు సమస్యలు వివరించడం జరిగింది ముఖ్యముగా పాల్వంచ మున్సిపాలిటీలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలి,గతంలో రిజిస్ట్రేషన్ అయ్యి ఇల్లు కట్టుకున్న ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేకుండా ఆపిన సర్వే నంబర్ 444,817,999,727 గల వీటిని పరిశీలించి యదావిధిగా పూర్వంగా ఏవిధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయో అదేవిధంగా చేయాలని,మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకునటకు పర్మిషన్ ఇవ్వాలని,పాల్వంచలో పబ్లిక్ పార్క్ కట్టాలని, మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పారదర్శకంగా మెరిట్ ప్రకారం ఇవ్వాలని దళారులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని మేమరడం ఇవ్వడం జరిగింది లిఈ కార్యక్రమములో:పాల్వంచ పట్టణ మున్నూరుకాపు అద్యక్షులు చిన్నంశెట్టి రంగారావు, ఏ బ్లాక్ అద్యక్షులు చావా వీరయ్య చౌదరి,పాల్వంచ పట్టణ,మండల ఓబీసీ అద్యక్షులు బి.ఎన్ చారి,కట్ట సోమయ్య,సీనియర్ నాయకులు ఆరుద్ర సత్యనారాయణ ఐ ఎన్ టి యు సిజిల్లా అధ్యక్షులు జెలీల్,సీనియర్ నాయకులు ముత్యాల హనుమంతరావు,ఇమ్మాన్యుల్,రామ్ నాయక్,యూత్ నాయకులు యమ్మన భను తేజ,తదితరులు పాల్గొన్నారు

## నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి




**గజ్వేల్ జూన్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ వోగ్ బట్టల షాప్ బుధవారం ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జెడ్పిటిసి మల్లేశం, చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని, నూతనంగా ప్రారంభించిన వస్త్రాలయం యజమాని మధును అభినందించి నాణ్యమైన వస్త్రాలను విక్రయించి వినియోగదారుల మన్నన పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయుద్ధిన్,కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,భాగ్యలక్ష్మి దుర్గా ప్రసాద్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణ రెడ్డి, కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్,నిమ్మ రమేష్,గజ్వేల్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నవాజ్ మీరా,బట్టల షాప్ యాజమాన్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ..



**వేములవాడ, జూన్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణ పోలీసులు, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల విద్యార్థులచే పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ వీర ప్రసాద్ సూచించారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఆయన కోరారు. ర్యాలీకి సహకరించిన కళాశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావుని మర్యాదపూర్వకంగా కలిసిన రుప్లతండా గ్రామస్తులు



**భద్రాది కొత్తగూడెం జిల్లా జూన్ 25 (మన వార్తా ప్రతినిధి ఫాల్గుణ)** భారత కమ్యూనిస్టు పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు గారిని కలిసిన అంజనాపురం పంచాయతీ రూప్లతండ గ్రామస్తులు... వీరు గ్రామంలోని ప్రధాన సమస్యలు సైడ్ డ్రైనేజీ ఇతర ప్రధాన సమస్యల గురించి చర్చించిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యులు బానోత్ హతిరాం,మాజీ వార్డు మెంబర్ సభ్యులు ధరావత్ కీమా, అజ్మీర రమేష్,శాఖ కార్యదర్శి ధారావత్ సురేష్,బోడ మాన్సింగ్ జరప్ల శంకర్,మాలోత్ లింగ, లాలు బానోత్ లక్మ , బానోత్ మహేందర్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రజక సంఘం అధ్యక్షుడిగా కాల్వ తిరుపతి ఎన్నిక



**శంకరపట్నం,జూన్ 26(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మెట్ పల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కాల్వ తిరుపతి,ఉపాధ్యక్షులు కొల్లూరి చంద్రమొగిలి,ప్రధాన కార్యదర్శి భామండ్లపెల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రజక సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాల్వ సంపత్, కాల్వ ఐలయ్య,రాజయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్ జూన్ 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో కొలువైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం 36 వార్షికోత్సవ వేడుకలు ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు,ఉదయం ఆలయ ప్రాంగణంలో గోవులకు పూజలు, గణపతి పూజ, పుణ్యావాచనం ,నవగ్రహ పూజలు,నిర్వహించారు, అమ్మవారికి 54 కిలోల తేనె ఉపయోగించి పంచామృత అభిషేకం చేశారు, అనంతరం సామూహిక కుంకుమార్చన,వాసవి పారాయణం, మంత్ర పుష్ప మంగళహారతి తో విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి కృపా కటాక్షాలు ఉంటాయని అన్నారు సామూహిక కుంకుమార్చన వాసవి పారాయణం నిర్వహించిన మహిళలని అభినందించారు ఈ కార్యక్రమంలో పురోహితులు శంకర్ పంతులు,కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి,ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, నంగునూరి సత్యనారాయణ,నేతి శ్రీనివాస్, సూర ఆంజనేయులు,గోలి సంతోష్, ఎర్రం శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,ఎన్ సీ సంతోష్, రావికంటి చంద్ర శేఖర్,శివకుమార్, జగ్గయ్యగారి శేఖర్, సిద్ది నవీన్, కొమర వెల్లి శంకరయ్య, సంపత్, శ్రావణ్ ,గుడాల రాధాకృష్ణ, కాశీనాథ్, కైలాస ప్రశాంత్, ఉమేష్, మహేందర్, గందే సంతోష్, ఆర్యవైశ్య నాయకులు,మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## కల్కి మూవీ థియేటర్ల వద్ద అభిమానుల హంగామా...




**-ప్రభాస్ బ్యానర్లతో నిండిపోయిన థియేటర్లు**
**-సూపర్ హిట్ కాయమంటున్న అభిమానులు**

**జమ్మికుంట, జూన్26( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ కల్కి 2898 ad అనే భారీ బడ్జెట్ సినిమా రూపొందిన సంగతి తెలిసిందే. ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తరుణంలో కల్కి మూవీ థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమాన సంఘ నాయకులు మండల అధ్యక్షులు శివాజీ, మండల ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, ఇల్లంతకుంట అధ్యక్షులు అనిల్ లు మరియు అభిమానుల కోలాహలం నెలకొంది, థియేటర్లలో ఎటు చూసిన ఫ్లెక్సీలతో నిండిపోయింది. తమ అభిమాన హీరో ప్రభాస్ కల్కి సినిమా చూడడానికి అభిమానులు ముందు రోజు నుండే టికెట్లు బుక్ చేసుకుని ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ మొత్తంగా 'కల్కి..' సినిమా ఓ గొప్ప అనుభూతి ఇస్తుందని, అంతకు మించి ఏం చెప్పినా తక్కువే అవుతుందని వారు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివాజీ, మండల ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, ఇల్లంతకుంట అధ్యక్షులు అనిల్, రమేష్,సంపత్, లక్ష్మణ్, హరీష్,రవి, వంశీ,కిషోర్, వరుణ్,సుమన్, అజయ్ మరియు అభిమానులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారమే..




**జమ్మికుంట, జూన్ 26( మన వార్త ప్రతినిధి):** మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్పరిణామాల గురించి సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దనీ జమ్మికుంట పట్టణ సీఐ వరగ%శీ%టి రవి పేర్కొన్నారు.జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవితం పెంపొందించుకోవాలని సీఐ అన్నారు.మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుపోవద్దని సూచించారు. సరదాకోసం ఒక్కసారి మాదకద్రవ్యాలు వాడితే అది వ్యసనంగా మారి జీవితాన్నే హరించి వేస్తుందని చెప్పారు. తమలాగా తమ పిల్లలు కష్టపడకూడదు చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదిగి సమాజంలో గౌరవంగా బ్రతకాలని రెక్కలు ముక్కలు చేసుకుని చదివిస్తున్నారు తలిదండ్రులు అని చెప్పారు.శ్రద్ధగా చదువుకుని తల్లి దండ్రుల కళలను నెరవేర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వైపు విపులంగా వివరించారు.యువత గంజాయి, కొకైన్, ఆల్కహాల్ బారిన పడకూడదని పట్టణంలో,మండలంలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే 100 కి గాని పోలీస్ లకు గాని సమాచారం అందించాలని, పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జీఎస్ ఆర్ ఐ టీ ఐ నిర్వాహకులు విరరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై పోలీస్ కొరడా..



**వేములవాడ, జూన్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2024 సంవత్సరంలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు పాలవడుతున్న 163 మందిపై కేసులు నమోదు చేసి 161 వాహనాలు సీజ్ చేయడం జరిగింది. తరచు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వాహనాల జప్తు కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ అప్పజెప్పడం జరుగుతుందిజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వాహనాలను గుర్తించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరుగుతుంది అని ,అక్రమ ఇసుక రవాణాలో రెండు సార్ల కన్నా ఎక్కువ సార్లు వాహనాలు పట్టుపడితే అట్టి వాహనాల జప్తు కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ సిరిసిల్ల కి అప్పజెప్పడం జరిగుతుందన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ వారు అట్టి వాహనాలను కోర్టులో హాజరు పర్చగా అట్టి వాహనాలను కోర్ట్ జప్తు చేసి అట్టి వాహనాల మీద కోర్ట్ కఠిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. వ్యవసాయ పనులు నిమిత్తం సబ్సిడీలో తీసుకున్న ట్రాక్టర్ లు వ్యవసాయ పనులు మినహా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ పట్టుబడితే అట్టి ట్రాక్టర్లు సీజ్ చేసి వాటియొక్క సబ్సిడీ రద్దు చేయుటకోసం సిపార్సు చేయడం జరుగుతుందన్నారు. బుధవారం రోజున అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా ముస్తాబద్ ,ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ల పరిధిలో 08 వాహనాలు గుర్తించి అట్టి వాహనాలను సీజ్ చేసి 12 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## సజ్జు ను సన్మానించిన ఎన్ ఆర్ ఐ లు..



**జమ్మికుంట, జూన్ 26( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతంగా నియామకమైన మహమ్మద్ సజ్జును ఆస్ట్రేలియా న్యూ సౌత్ వెల్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి మనోజ్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న మహమ్మద్ సజ్జును అందరూ ఆదర్శంగా తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమం లో అడ్వాకేట్ ఎస్ వై థామస్, పంజలా మహేష్,, నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్జ్ భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి




జహీరాబాద్, జూన్ 26 (మన వార్త ప్రతినిధి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ బుధవారం ఎమ్మెల్యే మాణిక్ రావు, జిల్లా పాలనాధికారి వల్లూరి క్రాంతి లతో కలిసి నిమ్జ్ భూ నిర్వాసితులకు చెక్కులను పంపిణీ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రైతులకు అధికారులు ఇబ్బందుల పాలు చేయకూడదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఎల్గోయి, ముంగి, గ్రామాల సుమారు 500 వందల ఎకరాల కు, 269 మంది భూ నిర్వాసితులకు 22 కోట్ల 75 లక్షల పై చిలుకు డబ్బుల చెక్కులను అందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భూ నిర్వాసిత బాధ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అపరి శుభ్రత పై కలెక్టర్ వల్లూరి క్రాంతి సీరియస్



**జహీరాబాద్, జూన్ 26(మన వార్త ప్రతినిధి )**జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఉన్న అపరి శుభ్రత పై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అసంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ బుధవారం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో వైద్యుల ద్వారా రోగులకు అందుతున్న సేవలను చికిత్స పొందుతున్న అనారోగ్యులను అడిగి తెలుసుకున్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్, ల్యాబ్, అంబులెన్స్, స్కానింగ్ తదితర వైద్య సేవలను, వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు. ఆసుపత్రిలో కలియ తిరుగుతూ మరుగు దొడ్లు, శానిటేషన్ ను పరిశీలించారు. వైద్యం కొరకు వచ్చిన అనారోగ్యులు, ఆసుపత్రి లోని అపరిశుభ్రత తో ఇబ్బంది పడకుండా చూసుకునే బాధ్యత వైద్యులదే అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యులు శేషుబాబు పి, ఇతర వైద్యులు, సిబ్బంది కలెక్టర్ తో పాటు ఉన్నారు.

## రైతు రుణమాఫీ కాంగ్రెస్ తోనే సాధ్యం



**గజ్వేల్ జూన్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసామని క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ ఆయన బుధవారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయడానికి 31 వేల కోట్లు అవసరం అంచనా వేశారని అవుతాయని గత పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 28 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసిన పూర్తిస్థాయిలో రుణమాఫీ పూర్తి కాలేదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్యాబినెట్లో రైతు రుణమాఫీకి ఆమోదం తెలపడం వల్ల సీఎం రేవంత్ రెడ్డికి మరియు మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

## రైతు రుణమాఫీ హర్షనీయం గాజుల శ్రీనివాస్



**గజ్వేల్ జూన్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గజ్వేల్ మాజీ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల శ్రీనివాస్ బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, బడుగు బలహీనవర్గాలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎన్నికల్లో ఇచ్చిన రైతు రుణమాఫీ ఇటీవల క్యాబినెట్ లో ఆమోదం తెలపడం హర్షణీయం అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## డ్రగ్స్ అంతర్జాతీయ దినోత్సవ ర్యాలీ



**గంభీరావుపేట, జూన్ 26 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజునడ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి ఎస్ఐ బి రామ్మోహన్ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువతవిద్యార్థులతో కలసి గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ మైదానంలో మొదటగా విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలన కోసం ఎస్ఐ రామ్మోహన్ ప్రతిజ్ఞ చేపించారు, అనంతరం కేజీ టు పీజీ నుండి మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్సై బి రామ్మోహన్ మాట్లాడుతూ. డ్రగ్స్ నిర్మలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాం అని ఎస్సై పిలుపునిచ్చారు. యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**-మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి**



**మంచిర్యాల జూన్ 26 (మన వార్త ప్రతినిధి)** మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని మత్తు పదార్థాలు లేని సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి కేకే 5 గని మేనేజర్ అల్లావుద్దీన్లు తెలిపారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏరియాలోని కేకే ఐదు గని పై నిర్వహించిన గంజాయి మాదకద్రవ్య నిర్మూలన అవగాహన సదస్సు లో వారు మాట్లాడారు. దేశ ప్రగతికి మూల స్తంభాలు సింగరేణి ఉద్యోగులని నిరంతరం పకృతికి విరుద్ధంగా బొగ్గు బావుల్లో పని చేస్తూ దేశ సంపదను సృష్టిస్తున్నారని తెలిపారు. చదువుకునే వయసులోనే గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో అధిక శాతం ఉద్యోగుల పిల్లలు కూడా ఉంటున్నారని పేర్కొన్నారు. ఉన్నత చదువుల కోసం హైదరాబాదు ఢిల్లీ ఇతర రాష్ట్రాలకు వెళ్లినటువంటి పిల్లలు ఏమి చేస్తున్నారు ఎలా చదువుకుంటున్నారు ఆరా తీయడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. ప్రతిరోజు పిల్లలతో మాట్లాడడంతో పాటు వారి కొంత సమయం కేటాయించడం వలన బాధ్యతతో ఉంటారని అన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాలను నిషేధించినందున వాటిని విక్రయించిన వినియోగించిన నేరమే అని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులకు కూడా మాదకద్రవ్యాలపై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలు లేని సమాజ స్థాపన గేయంగా అందరం ఐక్యమత్యంతో ముందుకు సాగాలని చెప్పారు. అనంతరం మాదకద్రవ్యాలను అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్ అసిస్టెంట్ మేనేజర్ జస్వంత్ సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్ గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి గార్ల సంపత్ కంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి - సమాజానికి ఆదర్శంగా నిలవాలి

**- చిరాగ్ పల్లి ఎస్ఐ నరేష్**



**జహీరాబాద్, జూన్ 26 (మాన వార్త ప్రతినిధి):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని చిరాగ్ పల్లి ఎస్ఐ పిలుపునిచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండల కేంద్రంలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి వరల్డ్ యాంటీ డ్రగ్స్ డే బ్యానర్ తో వీధి విధిన ర్యాలీ నిర్వహించి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామ కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి, మాదక ద్రవ్యాల భారిన పడి మానవ జీవితాలు నష్టపోయిన విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు యం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ జూన్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వార్షికోత్సవ వేడుకలు బుదవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్యుల కులదైవం అని అమ్మను పూజిస్తే అంతా శుభం కలుగుతుందని గజ్వేల్ లో నిర్వహించిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు


## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

**-కమిషనర్ అయాజ్...**



**జమ్మికుంట, జూన్ 26( మన వార్త ప్రతినిధి )**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొవాలని మున్సిపల్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని పట్టణ ప్రజలు పరిసర ప్రాంతాలను, ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ ప్రజలకు సూచించారు. ఇంటిలో కూలర్లు,పూలకుండీలు, వాడి పడేసిన కొబ్బరి చిప్పలలో నీరు నిలువ వుండకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేగా పాటించాలని తెలిపారు. నీరు నిల్వ ఉండే చోట దోమలు ఆవాసం ఏర్పరచుకొని దోమల సంతతిని పెంచుకుంటాయని వీటి వలన డెంగు, మలేరియ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. కావున పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. చెత్తను మురికి కాలువలలో పడవేయకుండా తడి చెత్తా పొడి చెత్తా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. అదేవిధంగా ఖాళీ స్థలాలలో చెట్లు పెరిగి చెత్తా పేరుకుపోవడంతో నీరు నిలువ ఉండటం జరుగుతుందని,నీరు నిలువ ఉండటం వలన దోమలు, ఈగలు, క్రిమీ కీటకాలు ఆవాస ఏర్పరచుకుంటాయని తెలిపారు.కావున కాళీ స్థలాలను శుభ్రంగా ఉంచాలని ఖాళీ స్థలాల యజమానులకు సూచించారు. లేనియెడల మున్సిపల్ ఆక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిదంగా చికెన్, మటన్,హొటల్, రెస్టారెంట్ లలో పరిశుభ్రత పాటిస్తూ తినుబండారాలపైన ఈగలు దోమలు వాలకుండా జగ్రతపాటించాలని సూచించారు.ఏక్షణమైనా తనిఖీ నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

## చిట్కూల్ పెద్ద చెరువులో చేపల మృతి



**-చెరువు ఆధారంగా వందల కుటుంబాలు.**
**-ప్రభుత్వం ఆదుకోవాలి.**
**-ముదిరాజులకు నీలం భరోసా.**

**పటాన్ చెరువు , జూన్ 26 (మన వార్త ప్రతినిధి డి.రాము):** 230 ఎకరాలకు పైగా విస్తీర్ణం కలిగి ఉన్న చిట్కూల్ పెద్ద చెరువులో టన్నులకొద్ది చేపలు మృతి చెందాయి. ఈ చెరువు పై ఆధారపడి కొన్ని వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. చేపల మృతితో ఈ చెరువుపై ఆధారపడ్డ మత్స్యకారులు ఆందోళన చెందారు. ఇటీవల పడిన వర్షాల కారణంగా పాశమైలారం పారిశ్రామిక వాడ నుండి కాలుష్యవర్ధ జలాలు చెరువులో కలవడం వలన చేపలు భారీగా మృతి చెంది ఉండొచ్చని మత్స్యకారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు సమీపంలో ఉన్న మహేశ్వర వైద్య కళాశాల నుండి వైద్యవర్ధాలు చెరువులోకి చేరే అవకాశం ఉందని తద్వారా చేపలు మృతి చెంది ఉండొచ్చని మరికొందరు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు,సంఘటనా స్థలానికి చేరుకుని శాంపిల్స్ సేకరించారు వాటిని పరిశీలించిన అనంతరం చట్టపరమైన చర్యలు చేపడతామని పిసిబి అధికారి తెలిపారు. విషయం తెలుసుకున్న నీలం మధు ముదిరాజ్ వీడియో సందేశాన్ని పంపించారు ప్రస్తుతం తాను స్థానికంగా అందుబాటులోలేని కారణంగా సంఘటన స్థలానికి రాలేకపోతున్నానని చేపల మృతికి కారణాలు విశ్లేషించవలసిందిగా అధికారులను కోరడం జరిగిందని తాను స్థానికంగా అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం నుండి వ్యక్తిగతంగాను మత్స్యకారులకు సహాయాన్ని అందిస్తానని తెలిపారు.



# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**–హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్**

**శంకరపట్నం,జూన్ 26(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకరపట్నం మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును వృధా చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని,డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ కఠినంగా ఉందని అన్నారు.యువత మంచి మార్గంలో నడిచి ముందుకు సాగాలని అందుకు పోలీస్ శాఖ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి,ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి,ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత



**గజ్వేల్ జూన్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు నేడు మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ సిఐ బి సిఐ సైదా ఆధ్వర్యంలో గజ్వేల్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఉపన్యాసము, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

## ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు..



**ఇల్లందకుంట జూన్ 26 ( మన వార్త ప్రతినిధి దేవేందర్ )**ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ప్రతి ఏటా ముదిరాజులు అత్యంత పవిత్రంగా.. ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పెద్దమ్మ తల్లి బోనాలను ఈసారి అంగరంగ వైభవంగా ఇంటింటికి బోనంతో డీజే పాటలతో ఆనందంగా జరుపుకోవడం జరిగింది. వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ పెద్దమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అలాగే చేపలు పట్టడానికి వెళ్లిన సందర్భంలో చెరువులలో ఎటువంటి ఆపదలు ఎదురుకాకుండా ఎటువంటి ఆటంకాలు ఎదురుగాకుండా ఉండాలని నిండు మనసుతో ఆ పెద్దమ్మతల్లిని వేడుకుంటూ ముదిరాజుల ఆడబిడ్డగా కొలుస్తూ ఈరోజు ఘనంగా బోనాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ అధ్యక్షులు జెకే... మరియు సిరిసేడు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రెడ్డి సారంగం..కుల పెద్దమనిషి పుట్ట కుమారస్వామి ఉపాధ్యక్షులు పుట్టరాజు డైరెక్టర్లు.. బ్యాచ్ పెద్ద మనుషులు పద్మయ్య.. చంద్రమౌళి. అశోక్. చిరంజీవి. శివ. రవి. చేరాలు. రాజాకోమురయ్య. సాయిలు. రాయమల్లు.రెడ్డి కుమార్ తోపాటు ఇల్లందకుంట ఎస్ ఐ రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయ అభివృద్ధికి వెలిచాల భారీ విరాళం

**వేములవాడ జూన్ 26 ( మన వార్త ప్రతినిధి )**దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజన్న ఆలయానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు రూ.10 లక్షలు విరాళం అందించారు. కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల సమయంలో ఆలయ అభివృద్ధికి తోడ్పడతానని ప్రకటించిన రాజేందర్ రావు అప్పుడు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎంత మొత్తం సహాయం చేస్తాననే విషయాన్ని వెల్లడించలేకపోయారు. ప్రస్తుతం ఎన్నికలు పూర్తయి తాను ఓటమికి గురైనప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ఆలయ అభివృద్ధి కొరకు రూ. 10 లక్షలు అందజేశారు. తన భార్య వెలిచాల రేఖ పేరుతో ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీకి అందజేయగా బ్యాంకు నుండి రూ.10 లక్షలు స్వీకరించిన ఆలయ కమిటీ నిర్వాహకులు రాజేందర్ రావుకు నగదు ముట్టినట్టు రసీదును పంపించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, కరీంనగర్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని, ముఖ్యంగా ప్రసాద్ స్కీం ద్వారా పార్లమెంట్ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై దృష్టి సారించాలని బండి సంజయ్ ని కోరారు. కరీంనగర్ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేములవాడ రాజన్నను ప్రార్థించారు.

# వైద్య శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది..



**వేములవాడ జూన్ 26 ( మన వార్తా ప్రతినిధి )**వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ హాల్లో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, న్యాయవాద కుటుంబాలకు, కోర్టు సిబ్బందికి ఉచితంగా గుండె స్కానింగ్ (టూడీ ఈకో) బీపీ, షుగర్, ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించారు. మొదటగా వైద్యులు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించిన అనంతరం అవసరమగు వారికి మిగతా పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఉచిత పరీక్షలను దాదాపు 100 మంది వినియోగించుకున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన ఫార్చ్యూన్ హాస్పిటల్ యాజమాన్యానికి అధ్యక్షులు గుడిసె సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

## యువత గంజాయి సేవించి జీవితం నాశనం చేసుకోవద్దు..




**వేములవాడ, జూన్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):**దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని ఈ మేరకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ,రూరల్,బోయినపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారికి వారి తల్లిదండ్రులకు పట్టణ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు మారుతి, పృథ్వీదర్ గౌడ్ , సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను నిషేధిద్దాం-మంచి సమాజాన్ని నిర్మిద్దాం



**–బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**మంచిర్యాల జూన్ 26 ( మన వార్త ప్రతినిధి )**మందమర్రిలో బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పోలీస్ శాఖ సింగరేణి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో గంజాయి మత్తుపదార్థాల నిర్మూలన పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ రవికుమార్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ప్రాణాంతకమని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న వారిలో అధిక శాతం యువతీయువకులు ఉన్నారని పేర్కొన్నారు .దీనివల్ల చాలా సంఘ వ్యతిరేక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు అహర్నిశలు పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడుతుంటే వారు మాత్రం వీరి కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంతాల్లో గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై మృత్యువాత పడుతున్న వారి సంఖ్య అధికంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకోవడానికి హైదరాబాదు ఢిల్లీ ఇతర మహా నగరాలకు వెళ్లి డ్రగ్స్ కు బానిసలు ఉజ్జల భవిష్యత్తును కోల్పోతున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించి వారి ప్రవర్తన పై పరిశీలన చేసుకోవాలని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు కూడా ప్రకృతి విరుద్ధంగా పనిచేస్తున్నందున మంచి విటమిన్లతో కూడిన భోజనాలను భుజించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం వారి ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సుకోసం మత్తు పదార్థాలు లేని మానవ సమాజ నిర్మాణమే ధ్యేయంగా సింగరేణి యాజమాన్యం పనిచేస్తుందని చెప్పారు. అనంతరం పాఠశాల మైదానం నుండి కోల్ బెల్ట్ రోడ్డు మీదుగా ఆయా కాలనీలా మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిఐ శశిధర్ రెడ్డి ఎస్ఐ రాజశేఖర్ ఇతర అధికారులు యువకులు ఆటో యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఎదుట చెత్త తొలగించిన మాల మహానాడు నాయకులు



**గంభీరావుపేట ,జూన్ 26 (మన వార్త ప్రతినిధి )** గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట చెత్తాచెదారం వేయడంపై నిరసన కార్యక్రమం అధికారుల నిర్లక్ష్య వైఖరి పై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది తెలంగాణ మాల మహానాడు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొగ్గుల మల్లేశం ఈ కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది విగ్రహం దగ్గర చుట్టుపక్కల వారు చెత్తాచెదారం వేయడం సిగ్గుచేటు అధికారుల నిర్లక్ష్యం వలన నే జరుగుతుంది జరుగుతుంది సఫాయి కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గతంలో కూడా చెప్పడం జరిగింది ప్రపంచ దేశాలు ఆయనను కొనియాడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఆయన ఆశయాలు కొనసాగడం లేదు పోలీస్ శాఖ వారు కూడా అప్రమత్తంగా ఉండి ఎలక్షన్స్ వస్తే పెద్దమ్మ స్టేజి దగ్గర 24 అవర్స్ సెక్యూరిటీ ఉంచడం జరుగుతుంది అంబేద్కర్ గారు ఓటు హక్కు నిర్మించిన ఘనత అంబేద్కర్ గారిది విగ్రహాల దగ్గర 24 గంటలు ఒక హోంగార్డును ఏర్పాటు చేయవలసిందిగా తెలంగాణ మాల మహానాడు పక్షంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది గంభీరావుపేట ఈవో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రాజన్న సిరిసిల్ల డిపిఓ జిల్లా కలెక్టర్ స్పందించి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు అంబేద్కర్ విగ్రహాల దగ్గర ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎగదండి స్వామి మండల అధ్యక్షులు లక్కం బాబు దోసల వెంకట్ రాజం టేకుమల బాలయ్య దాసరి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

# మోటార్ సైకిళ్ళ నేరస్థున్ని చాకచక్యంగా పట్టుకొన్న పోలీసులు



**సిద్దిపేట జిల్లా సిద్దిపేట జూన్ 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** మోటార్ సైకిళ్ళు దొంగలించిన నేరస్థున్ని చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసిన వన్టౌన్ పోలీసులు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ కేసు వివరాలు తెలియపరుస్తూ బుధవారం నాడు వితకాల రవికుమార్ గణేష్ నగర్ సిద్దిపేట పట్టణం అతను తన యొక్క మోటార్ నెంబర్ %ూ్రా23+%-2455 కల దానిని తన ఇంటి ముందు నుండి ఉదయం 6 గంటలకు పార్కు చేసి 9 గంటలకు బయటకు వచ్చి చూడగా మోటార్ సైకిల్ కనబడలేదు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన మోటార్ సైకిల్ దొంగలించుకుని పోయినారని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ దొంగతనాల కేసులను ఎలాగైనా ఛేదించాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు,మరియు సిబ్బంది యాదగిరి, కిషన్, కనకరాజు, భూమలింగం, యాదగిరి, లతో ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వారి యొక్క పర్యవేక్షణలో ప్రత్యేక టీమ్స్ .నేరస్తుని వివరాలు తెలియపరుస్తూ కుమ్మరి సాయికుమార్ తండ్రి శ్రీనివాస్, వయస్సు 26 సం గ్రామం ధర్మారం మండలం మక్లూర్ జిల్లా నిజామాబాద్ నిందితున్ని ఈరోజు పాత బస్టాండ్ చౌరస్తా సమీపంలో అనుమానాస్పద పరిస్థితులలో కనిపించిన అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది.పై నేరస్తుని నేర ప్రవృత్తి 2020 సం లో నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 దొంగతనం కేసులలో పోలీస్ వారు అరెస్ట్ చేసి జైలుకి పంపినారు. జైలు నుండి వచ్చిన తరువాత తన దొంగ ప్రవృత్తి ని కొనసాగిస్తూ సుల్తాన్ బజార్, పెట్ బషీర్ బాగ్, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి చెంచల్గూడ, నిజామాబాదు, చెర్లపల్లి జైలులలో శిక్ష అనుభవించాడు. 2022 సంలో జైలు నుండి విడుదల అయిన తరువాత మళ్ళి వివిధ పోలీస్ స్టేషన్ పరిధి లో దొంగతనాలు చేస్తూ అట్టి వాహనాలను తన ఇంటి వద్ద దాచినానని తెలిపినాడు. తేది 24.03.2024 రోజున ఉదయం సిద్దిపేట గణేష్ నగర్ లో తిరుగుతుండగా ఒక ఇంటి పార్క్ చేసిన బైక్ ను దొంగతనం చేసి తన ఇంటి వద్ద దాచినాడు. ఈరోజు అట్టి బైక్ ను అమ్మడానికి సిద్దిపేట మీదుగా వెళ్తుండగా పోలీస్ వారు అరెస్ట్ చేసి అతని నుండి చోరి కి గురైన (19) ద్విచక్ర వాహనాలు మరియు 45 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.దొంగతనం చేసిన నేరస్తుని చాకచక్యంగా పట్టుకొని 19 మోటార్ సైకిల్ రికవరీ చేసినందుకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు, మరియు సిసిఎస్ సిబ్బంది యాదగిరి, కిషన్, సిద్దిపేట వన్ టౌన్ సిబ్బంది కనకరాజు, భూమలింగం, యాదగిరి, ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీకాంత్ లను అభినందించి త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు ప్రెస్ మీట్ లో అడిషనల్ డీసీపీ యస్ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలతో జీవితం నాశనం చేసుకోవద్దు..



**ఇల్లందకుంట జూన్ 26 ( మన వార్త ప్రతినిధి దేవేందర్ )**ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో.. టేకుర్తి మోడల్ స్కూల్లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ అవగాహన దినోత్సవం జరపడం జరిగింది. అందులో మత్తు పదార్థాల గురించి, వాటిలో కలిగే దుష్పరిణామాలు ప్రభావాల%ఢ% మరియు నాడీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావాల సామాజికంగా ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి పాఠశాల స్థాయి నుంచి పిల్లలకు వివరించడం జరిగింది. ఇందులో ఇల్లందకుంట మండలానికి సంబంధించిన ఎస్సై రాజకుమార్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్ హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు, సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# ఏకగ్రీవంగా లారీ అసోసియేషన్ ఎన్నికలు



**గంభీరావుపేట జూన్ 26 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రం లో బుధవారం రోజున మండల లారీ అస్సోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా మండల లారీ అస్సోసియేషన్ మండల గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ సాదిక్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు అధ్యక్షులుగా పల్లపు నర్సింలు, ఉపాధ్యక్షులు మూల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అబ్దుల్ వహీద్, కోశాధికారిగా పల్లపు నరేష్, కార్యదర్శిగా చెల్ల వెంకటేష్ చెల్ల సతీష్, కార్యవర్గ సభ్యులుగా పల్లపు దేవయ్య, పల్లపు పెద్ద నర్సింలు, పల్లపు నర్సింలు తదితరులను ఎన్నుకోవడం జరిగింది